www.eenadupratibha.net

# బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (తెలంగాణ)

## సంగ్రహణాత్మక మూల్యాంకనం – II

## పదోతరగతి తెలుగు మోడల్ పేపర్

## పేపర్ – I

| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచనలు: i) మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2.30 గంటలు జవాబులు రాయడానికి సమయం కేటాయించారు.

ii) పార్టు – A ప్రశ్నలకు జవాబుపత్రంలో సమాధానాలు రాయాలి.

iii) పార్టు – B ప్రశ్నలకు అదే జవాబుపత్రంలో జవాబులు రాసి, జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

| సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30 |
|---|---|---|

**I.** స్వీయరచన (30 మార్కులు)

అ) కింది ప్రశ్నలకు 5 – 6 వాక్యాల్లో జవాబులు రాయండి. $4 \times 3 = 12$

**1.** 'సిరిమూట గట్టుకొని పోవంజాలరే? ' అనడంలో బలి ఆంతర్యమేమై ఉంటుందో తెలపండి.

**2.** సమాజంలో మూఢనమ్మకాలు పోవాలంటే ఏం చేయాలి?

**3.** దాశరథి కృష్ణమాచార్యుల గురించి రాయండి.

**4.** తెలంగాణ పునర్నిర్మాణంలో మీరెలాంటి పాత్ర పోషిస్తారు?

ఆ) కిందివాటిలో ప్రతిభాగం నుంచి తప్పనిసరిగా ఒక ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి. $3 \times 6 = 18$

**5.** కోపం మనిషిని విచక్షణను కోల్పోయేలా ఎలా చేస్తుందో 'భిక్ష' పాఠం ఆధారంగా విశ్లేషించండి.

(లేదా)

'నగర జీవనం అవస్థల ప్రయాణం' అదెట్లో వివరించండి.

**6.** గోలకొండ పట్టణ ప్రత్యేకతలను రాయండి.

(లేదా)

కొత్తబాట పాఠం ఆధారంగా పల్లెల్లో వచ్చిన మార్పులను తెలపండి.

**7.** రామాయణంలో మీకు నచ్చిన ఒక పాత్ర గురించి వివరించండి.

(లేదా)

రామాయణం ఆధారంగా 'అన్నదమ్ముల అనుబంధం' గురించి రాయండి.

www.eenadupratibha.net

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మార్కులు: 10

**II. పదజాలం**

అ) కింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి. $16 \times \frac{1}{2} = 8$

**8.** 'దయిత' అంటే అర్థం ఏమిటి? ( )

అ) భర్త ఆ) భార్య ఇ) అత్త ఈ) మామ

**9.** కష్టాల సమయంలో 'ధృతి' కలిగి ఉండాలి. 'ధృతి' అంటే అర్థం- ( )

అ) కసి ఆ) ధైర్యం ఇ) ఇష్టం ఈ) దుఃఖం

**10.** నాగరాజు సుధాకర్‌ను ఉద్దిగా తీసుకున్నాడు. 'ఉద్ది' అంటే అర్థం గుర్తించండి. ( )

అ) దూరం ఆ) జత ఇ) ఇష్టంగా ఈ) శత్రువు

**11.** మా ఇంటి ముందరి చెట్టుపై బండ జింకలు ఉన్నాయి. 'బండ జింకలు' అంటే అర్థం ఏమిటి? ( )

అ) కోయిలలు ఆ) రామచిలుకలు ఇ) గబ్బిలాలు ఈ) కాకులు

**12.** 'హాటకం' పదానికి పర్యాయపదాలు ( )

అ) బంగారం, హొన్ను ఆ) వెండి, ఇత్తడి

ఇ) స్వర్ణం, ఇత్తడి ఈ) ఏదీకాదు

**13.** 'బ్రహ్మచారి, వడుగు' పదాలకు సరిపోయే పర్యాయపదం ( )

అ) వర్ణి ఆ) మాణవకుడు

ఇ) వర్ణి, మాణవకుడు ఈ) వేదండం

**14.** రాధిక పుస్తకాల 'పురాగ' తీసుకెళ్లింది. 'పురాగ' పదానికి పర్యాయపదాలు ( )

అ) కొన్ని, కావాల్సినవి ఆ) మొత్తం, అంతా ఇ) పూర్తిగా, కొన్ని ఈ) ఏదీకాదు

**15.** 'ఆసరా, తోడు' పదాలకు సరిపోయే పర్యాయపదం- ( )

అ) అపూటం ఆ) అండ ఇ) ఆసక్తి ఈ) నీడ

**16.** 'స్కందం' పదానికి నానార్థాలు గుర్తించండి. ( )

అ) కొమ్మ, ప్రకరణం ఆ) వాన, భాగం

ఇ) బంధం, కూలీ ఈ) సమూహం, సందడి

**17.** 'మేఘం, ఏనుగు, కఠినం' పదాలకు సరిపోయే నానార్థపదం ఏది? ( )

అ) వస్త్రం ఆ) పందెం ఇ) ఘనం ఈ) ఆవిరి

**18.** 'క్షేత్రం' అనే పదానికి నానార్థాలు ( )

అ) చోటు, పుణ్యస్థానం, భూమి ఆ) ఆకాశం, గాలి, శరీరం

ఇ) పుణ్యస్థానం, ఆకాశం, సంపద ఈ) చోటు, గాలి, దిక్కు

**19.** 'బాష్పం' అనే పదానికి నానార్థాలు గుర్తించండి. ( )

అ) పందెం, కన్నీరు, కూలీ ఆ) మేఘం, వాన, జల్లు

ఇ) కన్నీరు, ఆవిరి, ఇనుము ఈ) ఇనుము, మేఘం, ఏనుగు

www.eenadupratibha.net

**20.** 'విష్ణువు నాభి కమలం నుంచి పుట్టినవాడు' అనే వ్యుత్పత్తికి సమానమైన పదం ( )

అ) త్రివిక్రముడు ఆ) విశ్వంభరుడు

ఇ) పారాశర్యుడు ఈ) నీరజభవుడు

**21.** 'త్రివిక్రముడు' పదానికి వ్యుత్పత్త్యర్థం ( )

అ) మూడు మాటలచే ముల్లోకాలను కొలిచినవాడు

ఆ) మూడు చేతులతో ముల్లోకాలను కొలిచినవాడు

ఇ) మూడు అడుగులచే ముల్లోకాలను కొలిచినవాడు

ఈ) ఏదీకాదు

**22.** భానుప్రకాశ్ చక్కని కావ్యం రాశాడు. కావ్యం పదానికి వికృతి రూపం ( )

అ) కావ్యం ఆ) కబ్బం ఇ) కబ్బె ఈ) కాయం

**23.** 'జోదులు' పదానికి ప్రకృతి రూపం ( )

అ) జోడులు ఆ) యోధులు ఇ) జాదులు ఈ) జోకర్లు

**ఆ) కిందిపదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.** **2 × 1 = 2**

అ) చిత్తశుద్ధి ఆ) ఏకాకి

## పార్టు – B

### సమాధానాలు

8–ఆ; 9–ఆ; 10–ఆ; 11–ఇ; 12–అ; 13–ఇ; 14–ఆ; 15–ఆ; 16–అ; 17–ఇ; 18–అ; 19–ఇ; 20–ఈ; 21–ఇ; 22–ఆ; 23–ఆ.

అ) **చిత్తశుద్ధి:** చిత్తశుద్ధితో చేసిన ప్రతిపని విజయాన్ని ఇస్తుంది.

ఈ) **ఏకాకి:** ఏకాకిగా జీవితాన్ని గడిపితే దుఃఖం సంభవిస్తుంది.

**రచయిత: జి. అంజాగౌడ్**

www.eenadupratibha.net